# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. సంక్షేమం

- మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించండి
- మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



సాగర్‌కు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

మంథని, నవంబర్ 20: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి. సంక్షేమం కొనసాగుతాయని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పట్టణంలో సోమవారం ప్రచాం చేశారు. ఏడో వార్డులోని రజక, నాయీబ్రాహ్మణ, ఉస్మాన్‌పుర, దొంతులవాడ, భగత్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. బీఆర్ ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, మున్సిపల్ చేపట్టిన అభివృద్ధి పనుల బుక్‌ను అందజేశారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించాని అభ్యర్థించారు. వార్డులోని ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. 2014లో పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మంథని నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రచార కార్యక్రమానికి వచ్చిన పుట్ట శైలజను ముస్లింలతో పాటు పలువురు సన్మానించారు. ఉస్మాన్‌పూర్‌లోని ఈద్గాలో, భగత్‌నగర్‌లోని శ్రీ చెన్న పర్వతాల మల్లన్న దేవాలయంలో పూజలు చేశారు. భగత్‌నగర్‌కు చెందిన బోయిని సాగర్ యువకుడు బీఆర్ఎస్‌లో చేరగా పుట్ట శైలజ అతనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, గర్రెపల్లి సత్యనారాయణ, యాకుబ్, వీకే.రవి, నక్క నాగేంద్ర శంకర్, పోతరాజు వెంకటలక్ష్మి, జంజర్ల శేఖర్, కొట్టే పద్మ రమేష్, ఎంఎస్.రెడ్డి, అఫ్రోజ్‌ఖాన్, బాబా, బత్తుల సత్యనారాయణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజను సన్మానిస్తున్న నాయకులు

# బీఆర్ఎస్‌లో చేరాడనే అక్కసుతోనే దాడి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం, నవంబర్ 20: అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బర్ల చంద్రమౌళికి సంబంధించిన కారు అద్దాలను పగులగొట్టడం పిరికిపందచర్య అని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. బర్ల చంద్రమౌళి గతంలో కాంగ్రెస్‌లో పార్టీలో పనిచేశాడని, అతని భార్య సర్పంచ్‌గా పని చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గెలుపుకోసం కష్టపడ్డాడని తెలిపారు. చంద్రమౌళి అనారోగ్యంతో ఉంటే శ్రీధర్‌బాబు కనీసం పరామర్శించిన పాపానపోలేదన్నారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ హాస్పిటల్‌కు వెళ్లి చంద్రమౌళి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారన్నారు. దీంతో చంద్రమౌళి నెల క్రితం పుట్ట మధుకర్‌పై అభిమా నంతో బీఆర్ఎస్‌లో చేరాడని తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన మరుసటి రోజునుంచే సోషల్ మీడియాలో చంద్రమౌళిపై అనుచిత వాఖ్యలు మొదలుపెట్టారని మండిపడ్డారు. గ్రామంలో పుట్ట మధుకర్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అక్కసుతోనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైె చర్యలు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

**కాంగ్రెస్ నాయకునికి ప్రజలే బుద్ధి చెబుతారు**

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు ఎన్నికల సమయం వస్తేనే ఊసరవెల్లిలా పూటకో పార్టీ మారుతూ పబ్బం గడుపుకోవాలే తప్ప బీఆర్ఎస్ పార్టీని, నాయకులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. దుర్భాషలాడే సదరు నాయకుడికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇక్కడ వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, సర్పంచ్ తుంగాణి సమ్మయ్య, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేశ్, అలువోజు రవీందర్, నాయకులు నిమ్మతి ఆశాలు, రాగుల రాజేశం, తూండ్ల చందు, అల్గం రవి, జక్కుల రాజయ్య పాల్గొన్నారు.

## కళాశాల సందర్శన

మంథని, నవంబర్ 20: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను డీఐఈవో కల్పన సోమవారం సందర్శించారు. విద్యార్థుల హాజరు నమోదు, సిలబస్, ఇతర అంశాలపై చర్చించారు. అనంతరం విద్యార్థులు అందరూ కళాశాలకు హాజయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తీసుకు రావాలన్నారు. తరగతులకు హాజరు కానీ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వాళ్ల తల్లిదండ్రులతో మాట్లాడలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సలీమ్, అధ్యాపకులు విద్యాధికారిని సన్మానించారు.

## కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

ధర్మారం, నవంబర్ 20: ధర్మారం మండల కేంద్రానికి చెందిన సార్ల రాజేశం (55) కుటుంబ కలహాలతో సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై తనుగుల సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజేశంకు ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు. ఇద్దరు కొడుకులు ఉపాధి కోసం దుబాయ్ వెళ్లారు. వారిలో చిన్న కుమారుడు శివకుమార్ గత ఆరు నెలల క్రితం దుబాయ్ దేశం వెళ్లి అకస్మాత్తుగా తిరిగి ధర్మారం వచ్చాడు. దీంతో రాజేశం అతని కొడుకుతోపాటు కుటుంబ సభ్యులతో తరచూ ఇంట్లో గొడవ పడేవాడు. దీంతో రాజేశం తన జీవితం పై విరక్తి చెంది ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సార్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.




ర్యాలీని ప్రారంభిస్తున్నఅ ధికారులు

## ఓటు హక్కు వజ్రాయుధం

- జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్

మంథని, నవంబర్ 20: ఓటు హక్కు వజ్రాయుధంలాంటిందని, ఎన్నికల్లో తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, మంథని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమానాయక్ అన్నారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంథని పట్టణంలో వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, అన్ని విభాగాల అధికారులు కలిసి ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, ఆర్వో హనుమా నాయక్ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. తహసీల్దార్ రాజయ్య, మీడియా సెల్ నోడల్ అధికారి తూము రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ గిరిప్రసాద్, ఎంపీడీవో రమేష్, మున్సిపల్ కమిషనర్ సతీశ్, మంథని ఎస్ఐలు కిరణ్ కుమార్, రాణివర్మ, సంక్షేమ శాఖ సూపరిం టెండెంట్ కొట్టే రాజయ్య, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్, సంక్షేమశాఖ, జూనియర్ కళాశాల సిబ్బంది, బీఎల్వోలు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై శిక్షణ



మాట్లాడుతున్న మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి

రామగిరి, నవంబర్ 20: మండలంలోని సెంటినరీకాలనీ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంథని అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి పీవోలు, ఏపీవోలు, సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనింగ్ అధికారులకు ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై సోమవారం శిక్షణ ఇచ్చారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీ హనుమానాయక్ పలు సూచనలు చేశారు. ఎన్నికలు జరిగే ఒక్కరోజు ముందు జరిగే రిపోర్టింగ్ సమయం, ఓటింగ్ రోజు ముందు జరిగే మాక్ పోలింగ్ ఓటింగ్ మొదలుపెట్టే సమయం గురించి ఎలక్షన్ కమిషన్ ద్వారా వచ్చిన నియమాలు సరిగ్గా చదువుకొని ఆదేశాలు తప్పకుండా పాటించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి మోహన్ రెడ్డి, మీడియా సెల్ నోడల్ అధికారి తూము రవీందర్, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి రాజేశ్వరి, రాంచందర్ రావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్



నియామక పత్రం అందిస్తున్న నాయకులు

ముత్తారం నవంబర్ 20 : బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా సీతంపేట గ్రామానికి చెందిన రావుల రాజ్‌కుమార్ ను నియమిస్తూ మంథని బీఆర్ఎస్ అభ్యర్థి , పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి రాజ్‌కుమార్‌కు సోమవారం అందించారు. తన నియామకానికి సహకరించిన మండల నాయకులకు రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మంథనిలో పుట్ట మధుకర్ గెలుపుకోసం తన వంతు కృషిచేస్తానని తెలిపారు.ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసి చెల్కల స్వర్ణలత అశోక్, పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి , వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ముత్తారం అధ్యక్షుడు అలువోజు రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్ అల్గం పావని పాపయ్య, నాయకులు అమ్ము దేవేందర్, కుక్కడపు అశోక్, అమ్ము కుమార్, తూండ్ల చందు పాల్గొన్నారు.